ప్రజాశక్తి

శుక్రవారం 3 మార్చి 2023 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

గ్యాస్ ధరల పెంపుపై

నిరసనల వెల్లువ



మచిలీపట్నంలో

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో నిరసనలు వ్యక్తం చేశారు. సిపిఎం, సిపిఐ, టిడిపి, కాంగ్రెస్, పలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పలుచోట్ల ఆందోళనలు నిర్వహించారు. కృష్ణాజిల్లా మచిలీపట్నంలో జరిగిన నిరసనలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహరావు పాల్గొన్నారు. సిపిఎం ఆధ్వర్యాన ఇంకా గన్నవరం, ఉంగుటూరు మండలం పెద్ద అవుటపల్లి, ఐద్వా ఆధ్వర్యంలో గుడివాడలో నిరసన తెలిపారు. మోపిదేవిలో సిపిఎం, కాంగ్రెస్ నిరసన తెలిపాయి. అవనిగడ్డలో టిడిపి ఆధ్వర్యాన గ్యాస్ బండకు పాడిగట్టి ఊరేగించి విన్నూత్నంగా నిరసన తెలిపారు. అలాగే ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల, నందిగామ, విస్సన్నపేట, వత్సవాయి, జగ్గయ్యపేట, జగ్గయపేట మండలం షేర్ మహ్మద్‌పేట, ఎ.కొండూరు మండలం కంభంపాడు, ఐద్వా ఆధ్వర్యాన విజయవాడ 49వ డివిజన్, విజయవాడ రూరల్ మండలం నున్నలో టిడిపి ఆధ్వర్యాన ధర్నాలు నిర్వహించారు.



నందిగామలో

(వార్తలు 2, 5 పేజీల్లో)

9న విఎంసి బడ్జెట్ సమావేశం

ఆదాయం రూ.1373 కోట్లుగా అంచనా

ఖర్చు రూ.1419 కోట్లు

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ 2023-24 వార్షిక బడ్జెట్ సమావేశం ఈనెల 9వ తేదీ ఉదయం 10 గంటలకు మేయర్ అధ్యక్షతన జరుగుతుంది. ఈమేరకు కార్పొరేటర్లకు, ఆయా విభాగాల ఉన్నతాధికారులకు సమావేశం వివరాలతో పాటు బడ్జెట్ కాపీలను అందజేశారు. ఈ నేపథ్యంలో బడ్జెట్‌పై ఓ అవగాహనకు వచ్చేందుకు అధికార వైసిపి కార్పొరేటర్లతో మేయర్ రాయన భాగ్యలక్ష్మీ గురువారం తన చాంబర్లో ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. ఈసారి బడ్జెట్‌లో ఆదాయాల కన్నా ఖర్చులు ఎక్కువ చూపారు. మొత్తం ఆదాయం రూ.1373 కోట్లు వస్తాయని, ఖర్చులు రూ.1419 కోట్లు అవుతాయని అంచనా వేశారు. రెవెన్యూ ఆదాయం రూ.859.12 కోట్లు, కాపిటల్ ఆదాయం రూ.444.43 కోట్లు, డిపాజిట్లు, అడ్వాన్స్‌ల రూపంలో రూ.69.71 కోట్లు వెరసి రూ.1373.26కోట్లుగా చూపారు. అలాగే రెవెన్యూ ఖర్చుల కింద రూ.697.76 కోట్లు, కాపిటల్ ఖర్చులు రూ.634.31 కోట్లు, లోను రీపేమెంట్ల రూపంలో రూ.18.12 కోట్లు, డిపాజిట్లు, అడ్వాన్స్‌లు రూ.69.71 కోట్లు కలిపి మొత్తం రూ.1419.90 కోట్లు ఖర్చుల కింద చూపడం గమనార్హం.



అర్జునుడు భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న చంద్రబాబు

అర్జునుడుకు చంద్రబాబు నివాళి

ప్రజాశక్తి - గన్నవరం, మచిలీపట్నం అర్బన్ : విజయవాడలోని రమేష్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గరువారం తుదిశ్వాస విడిచిన టిడిపి సీనియర్ నేత, ఎంఎల్‌సి బచ్చుల అర్జునుడు భౌతికకాయాన్ని రమేష్ ఆస్పత్రి నుండి గన్నవరంలోని టిడిపి కార్యాలయానికి తరలించారు. టిడిపి కార్యాలయ ఆవరణలో ఉంచిన అర్జునుడు భౌతికకాయాన్ని గురువారం రాత్రి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ అర్జునుడు మతి పార్టీకి తీరని లోటన్నారు. పార్టీ ఆవిర్భావం నుండీ టిడిపిలోనే ఉంటూ విస్తరణకు ఎంతో కషి చేశారని కొనియాడారు. అందుకే ఆయనకు ఎంఎల్‌సి పదవినిచ్చి గౌరవించామని పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గంలో మూడేళ్ల నుండి పార్టీ బలోపేతానికి పార్టీ నాయకత్వంతో కలిసి కృషి చేశారని పేర్కొన్నారు. ప్రజల్లో మంచి నాయకుడిగా గుర్తింపు పొందారని, అలాంటి నాయకుడు ఇక లేరన్న విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని అన్నారు. అనంతరం అర్జునుడు కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ ఎప్పుడూ అండగా నిలబడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ ఎంపి కొనకళ్ల నారాయణ రావు, మాజీ (మిగతా 6లో)

బందరు మెడికల్ కళాశాల నిర్మాణం సకాలంలో పూర్తయ్యేనా?

- ఈనెలాఖరుకు ఏడు బ్లాకుల నిర్మాణమే లక్ష్యం
- రూ.80 కోట్ల విలువైన పనులు పూర్తి
- ఈ విద్యా సంవత్సరంలో 150 మెడికల్ సీట్లు కేటాయింపు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నం (బందరు) లో చేపట్టిన మెడికల్ కళాశాల నిర్మాణం మందకొడిగా సాగుతోంది. 2023-24 విద్యా సంవత్సరంలో ఈ కళాశాలకు 150 సీట్లను కేటాయించిన ప్రభుత్వం అడ్మిషన్లు స్వీకరించి విద్యార్థులకు తరగతులను ప్రారంభించాల్సి ఉంది. మొదటి సంవత్సరం తరగతుల నిర్వహణకుగాను ఏడు బ్లాకుల నిర్మాణాన్ని ప్రణాళికకు అనుగుణంగా నిర్దేశించిన గడువుగా ఉన్న ఈనెలాఖరుకు పూర్తి చేయాల్సి ఉంది. ఆ దిశగా పనులు మరింత వేగవంతం కావాల్సి ఉంది.

మచిలీపట్నం రాడార్ కేంద్రం సమీపంలో మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోంది. రూ.350 కోట్లతో కళాశాల సముదాయాల నిర్మాణ పనులను కాంట్రాక్టు సంస్థ చేస్తోంది. 64.38 ఎకరాల్లో మొత్తం 13.27 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 33 బ్లాకులు నిర్మించాల్సి ఉంది. 2021 జూన్లో కాంట్రాక్టు సంస్థ కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఈ ఏడాది డిసెంబర్ నాటికి కళాశాల నిర్మాణ పనులను పూర్తి చేయాల్సి ఉంది. కానీ సకాలంలో భూ సేకరణ పూర్తికాకపోవడం, అధిక వర్షాలు తదితర కారణాలతో నిర్మాణ పనులను ప్రారంభించేందుకు తొమ్మిది నెలలపాటు జాప్యం జరిగింది. ఈ ఏడాది ప్రారంభమయ్యే తరగతుల నిర్వహణకు అవసరమైన బ్లాకులను అందుబాటులోకి తీసుకు రావడానికి కాంట్రాక్టు సంస్థ పనులను వేగవంతం చేసింది. మొదటి సంవత్సరం విద్యార్థులకు డిపార్టుమెంట్ బ్లాకు, టీచింగ్ రూమ్, లాబొరేటరీ బ్లాక్, లెక్చరర్ గ్యాలరీ బ్లాక్, అడ్మినిస్ట్రేషన్ బ్లాక్, అకాడమిక్ అండ్ ఎగ్జామినేషన్ బ్లాక్, బాయ్స్, గర్ల్స్ హాస్టళ్ల బ్లాక్‌లు మొత్తం లక్షా 40 వేల చదరపు అడుగుల్లో ఏడు బ్లాకుల నిర్మాణాన్ని ఈనెలాఖరుకు పూర్తి చేయాలి. ఈ బ్లాకులకు సంబంధించి మొత్తం రూ.80 కోట్ల విలువైన నిర్మాణ పనులు జరగాల్సి ఉండగా, ఇప్పటికి రూ.55 కోట్లు విలువైన పనులు జరిగాయి. ఇంకా రూ.25 కోట్ల విలువైన పనులను ఈ నెలాఖరుకు పూర్తి చేయాలి.



నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాల

అనుబంధంగా జిల్లా ప్రభుత్వాస్పత్రి

నూతన మెడికల్ కళాశాలకు అనుబంధంగా మచిలీపట్నంలోని జిల్లా ఆస్పత్రితోపాటు క్యాంపస్‌లో మరో పది బ్లాకులతో 1000 పడకల ఆస్పత్రిని అందుబాటులోకి తీసుకురావాల్సి ఉంది. అయితే 670 పడకలతో 10 బ్లాకుల ఆస్పత్రి నిర్మాణం ఈ ఏడాది పూర్తయ్యే అవకాశం లేదు. ఈ క్రమంలోనే 330 పడకల జిల్లా ఆస్పత్రిని మెడికల్ కళాశాలకు అనుబంధంగా మార్చారు.

త్వరగా నిర్మాణ పనులు

ఎం.లింగయ్య నాయుడు, ఇఇ ఎపిఎంఎంఐడిసి

మెడికల్ కళాశాల నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. మార్చి నెలాఖరు నాటికి 1.40 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 7 బ్లాక్‌ల నిర్మాణాన్ని పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆ పనులు కూడా చివరి దశలో ఉన్నాయి. నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ కాంట్రాక్టు సంస్థకు తగిన సూచనలు ఇస్తున్నాం. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

సుస్థిరాభివృద్ధి సాధనలో అధికారులదే కీలక పాత్ర

రాష్ట్ర ప్రణాళిక శాఖ కార్యదర్శి విజయ్ కుమార్

ప్రజాశక్తి - విజయవాడ : సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టి పెట్టి రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చే బాధ్యత అధికారులపై ఉందని రాష్ట్ర ప్రణాళిక శాఖ కార్యదర్శి జిఎస్ఆర్‌కెఆర్.విజయ్ కుమార్ అన్నారు. విజయవాడ తుమలపల్లి కళాక్షేత్రంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధన స్పందనపై గురువారం కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. విజయ్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 17 సుస్థిరాభివృద్ధి సూచీలను ప్రాధాన్యతలుగా తీసుకుని 2030 నాటికి నూరు శాతం లక్ష్యాలను సాధించాలని నిర్ణయించినట్లు తెలిపారు. పేదరిక నిర్మూలన, ఆహార భద్రత, ఆరోగ్య సంరక్షణ, నాణ్యమైన విద్య, లింగ సమానత్వం, సురక్షితమైన నీరు, పరిశుభ్రత, అసమానతల తొలగింపు, ఉపాధి, ఆర్థికాభివృద్ధి, పరిశ్రమల ఏర్పాటు, మౌలిక వసతుల కల్పన, శాంతి, న్యాయవ్యవస్థలు, వాతావారణ పరిరక్షణ తదితర అంశాలు ఉన్నాయన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు మాట్లాడుతూ స్పందన ద్వారా జిల్లాలో 22,535 అర్జీలను స్వీకరించగా 22,101 అర్జీలను పరిష్కరించినట్లు తెలిపారు. 434 అర్జీలు వివిధ దశలో పెండింగ్‌లో ఉన్నాయన్నారు.



మాట్లాడుతున్న విజయ్‌కుమార్

కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా మాట్లాడుతూ సమస్యల మూలలను గుర్తించి పరిష్కరిస్తే సుస్థిరాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అనంతరం విలేజ్ వార్డు సెక్రటేరియట్ స్థాయిలో డేటా ఇంటిగ్రేషన్‌పై విఎస్ డబ్ల్యుఎస్ ప్రాజెక్టు లీడ్ అనూష, మెడికల్ అండ్ హెల్త్ ఇండికేటర్స్‌పై డిప్యూటీ డైరెక్టర్ శివశంకర్‌బాబు, పాఠశాల విద్యపై సిఎస్ఇ వి. విజయదుర్గా, న్యూట్రీషన్‌పై డబ్ల్యుడి అండ్ సిడబ్ల్యు స్టేట్ కో-ఆర్డినేటర్ రోజారాణి, స్పందనపై ఆర్టీజిఎస్ అధికారి జె జీవన్, పిఆర్ అండ్ ఆర్‌డి పై ఆ శాఖ ప్రతినిధి గీతారాణి, మున్సిపల్ ఎడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్‌పై యంయుఎడి జెడి పూర్ణచంద్రరావు, జాయింట్ పర్యావరణ పరిరక్షణ అంశంపై చీఫ్ ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ యంవి బాస్కర్‌రావు అవగాహన కల్పించారు. ఎన్‌టిఆర్ జిల్లా జెసి ఎస్ నూపూర్ అజయ్, విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్‌పుడ్కర్, కృష్ణాజిల్లా ఎస్‌పి పి.జాషువా, సబ్ కలెక్టర్ అదితి సింగ్, ఎన్‌టిఆర్ జిల్లా డిఆర్‌ఒ కె. మోహన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల సైన్స్ ప్రయోగాలతో కళకళలాడుతున్న ఎక్స్‌పో, పరిశీలిస్తున్న సెర్ప్ సిఇఒ ఇంతియాజ్

వార్త 8లో





సైన్సుతోనే సమాజాభివృద్ధి

సెర్ప్ సిఇఒ ఇంతియాజ్ సేఫ్ : సైన్స్ ఎక్స్‌పో ప్రారంభం

న్యూకాన్ బ్రిక్స్ ట్యాంక్‌లో పడి కార్మికుడు మృతి

రూ.25 లక్షల నష్టపరిహారం చెల్లించాలి : సిఐటియు

ప్రజాశక్తి కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల సమీపంలో గల న్యూకాన్ బ్రిక్స్ కంపనీ బాయిలర్ ట్యాంక్ లో ప్రమాద వశాత్తూ కార్మికుడు మృతి చెందిన సంఘటన గురువారం మధ్యాహ్నం జరిగింది. సంఘటనలోనే కార్మికుడు మృతిచెందినా, కంపెనీ యాజమాన్యం ఈ విషయాన్ని పోలీసులకు కాని, మృతుడి కుటుంబ సభ్యులకు కానీ సమాచారం ఇవ్వకుండా మతదేహాన్ని విజయవాడ ఆసుపత్రికి తరలించటం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సేకరించిన సమాచారం మేరకు పరిటాల గ్రామానికి చెందిన పోరంకి హరికృష్ణ (36) , న్యూకాన్ బ్రిక్స్ కంపనీ లో కార్మికుడు గా పని చేస్తున్నాడు. గురువారం మధ్యాహ్నం బాయిలర్‌లో పేరుకుపోయిన సిమెంట్ ను డ్రిల్లింగ్ మిషన్‌తో తొలగిస్తుండగా ఆకస్మాత్తుగా విద్యుత్ సరఫరా అయి షాక్ గురై అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలిసిన వెంటనే కంపెనీ యాజమాన్యం ఆదేశాలతో సిబ్బంది మృతదేహాన్ని హుటాహుటిన విజయవాడ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే హరికష్ణ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడు హరికష్ణ కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కంపెనీలో డ్యూటీ కి వెళ్లి ప్రమాద వశాత్తూ హరికష్ణ మృతి చెందిన విషయం తెలియగానే భార్య, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

25 లక్షల నష్టపరిహారం అందించాలి : సిఐటియు

న్యూకాన్ బ్రిక్స్ కంపనీ లో ప్రమాదవశాత్తూ మృతి చెందిన కార్మికుడు పోలంకి హరికృష్ణ కుటుంబానికి కంపెనీ యాజమాన్యం 25 లక్షల రూపాయలు నష్టపరిహారం అందించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కంపెనీలో కార్మికులకు భద్రత పరికరాలు, జాగ్రత్తలు పాటించకపోవడం వల్ల ప్రమాదాలు జరిగి అమాయక కార్మికుల ప్రాణాలు కోల్పోవటం బాధాకరమన్నారు.


మృతుడు హరికృష్ణ



న్యూకాన్ బ్రిక్స్ కంపెనీ

యాజమాన్యం తక్షణం స్పందించి మృతి చెందిన కార్మికుడు కుటుంబానికి నష్ట పరిహారం అందించాలని కోరారు. కుటుంబం లో ఒకరికి కంపెనీ లో పర్మినెంట్ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కూడా మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ఫ్యాక్టరీల్లో యాజమాన్యం కార్మికుల భద్రత కల్పించేలా కార్మిక శాఖ చర్యలు తీసుకోవటంతో పాటు, ప్రతినెలా కార్మిక శాఖ అధికారులు తనిఖీలు చేయాలన్నారు.

ట్రాక్టర్ బోల్తాపడి యువకుడు మృతి

ప్రజాశక్తి-వత్సవాయి : ట్రాక్టర్ తిరగబడి యువకుడు మతి చెందిన సంఘటన మండలంలోని చిట్యాల గ్రామంలో చోటు చేసుకుంది. సేకరించిన సమాచారం మేరకు అనుమంచిపల్లి గ్రామానికి చెందిన పాతకోటి హర్షవర్ధన్ (22) చిట్యాల గ్రామంలోని రైస్ మిల్లులో వే బ్రిడ్జి వద్ద ట్రాక్టర్ ట్రాలీని పక్కకు తీస్తున్న సమయంలో డ్రైవింగ్ సరిగా రాని కారణంగా వే బ్రిడ్జిని ఎక్కిస్తున్న సమయంలో ట్రాక్టర్ అదుపుతప్పి తిరగబడడంతో ప్రమాదవశాత్తు అక్కడికక్కడే చనిపోయాడు. సమాచారాన్ని తెలుసుకున్న స్థానిక ఎస్సై అభిమన్యు సంఘటన స్థలానికి చేరుకొని దీనిపై సంబంధిత కేసు నమోదు చేసి మతుడిని పోస్టుమార్టం నిమిత్తం జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మండలంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని మండల పరిషత్ అధ్యక్షురాలు రామినేని దేవిప్రవీణ్య వీరస్వామినాయుడు అన్నారు. గురువారం నాడు జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో గ్రామాల్లో ఉన్న సమస్యలను సభ్యుల ద్వారా ఆమె తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అధికారులు ప్రజలకు, ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్లు, విద్యుత్, ఆర్టీసీ మొదలైన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ పి శంకరరావు, తహసీల్దార్ పాల్, వైస్ ఎంపీపీ లు చాట్ల రాబర్ట్, పాటిబండ్ల శ్రీనివాసరావు, సర్పంచ్ లు, ఎంపిటిసి లు, అధికారులు పాల్గొన్నారు.

నవ నందిగామకు సహకరించాలి : మొండితోక

ప్రజాశక్తి-నందిగామ : విజయవాడ తరువాత అభివద్ధి చెందిన పట్టణంగా నందిగామను తీర్చిదిద్దుతున్నామని నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్మోహనరావు, ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్ లు పేర్కొన్నారు. నందిగామ పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయం వద్ద గాంధీ సెంటర్ టు చందాపురం బైపాస్ వరకు గల చందర్లపాడు రోడ్డు అభివద్ధిలో భాగంగా సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన నిర్మాణ పనులకు జగన్ మోహన్ రావు, అరుణ్ కుమార్ గురువారం శంకుస్థాపన నిర్వహించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ నందిగామ పట్టణాన్ని నవ నందిగామ గా తీర్చిదిద్దుతామని, పట్టణ అభివద్ధిలో భాగంగా చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, నగర పంచాయతీ కమిషనర్ డాక్టర్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్, వైస్ చైర్మన్ మాడుగుల నాగరత్నమ్మ పాల్గొన్నారు .

విశ్వనాథం విగ్రహ ఏర్పాటుకు అభ్యంతరం శోచనీయం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ఐదు దశాబ్దాల క్రితమే జగ్గయ్యపేటకు రక్షిత మంచినీటి పథకం ద్వారా పైప్‌లైన్ వ్యవస్థ, విద్యుత్ సౌకర్యాన్ని కల్పించిన అభివద్ధి ప్రదాత సర్దార్ సామినేని విశ్వనాథం విగ్రహం ఏర్పాటు చేయడానికి టిడిపి అభ్యంతరం చెప్పడం శోచనీయమని కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు గురువారం తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ హయాంలో 2014-2019 వరకు బుద్ధుడు విగ్రహం, జ్యోతిరావు పూలే, అబ్దుల్ కలామ్, పొట్టి శ్రీరాములు విగ్రహం తదితర మహనీయులు దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా సేవలందించి మహనీయులుగా నిలిచిన ప్పటికీ, జగ్గయ్యపేట అభివద్ధితో వారికి ఎటువంటి సంబంధం లేదని అన్నారు. అయినప్పటికీ వారి విగ్రహాల ఏర్పాటు పై తమ పార్టీ నాయకులు ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదన్నారు. కానీ జగ్గయ్యపేటకు 24 ఏళు సర్పంచ్ గా పనిచేయడమే కాకుండా ఎంతోమంది రాజకీయ ఉద్దండులకు రాజ గురువుగా ఉండి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గా, ఎస్ జి ఎస్ కాలేజ్ ప్రెసిడెంట్ గా అనేక సేవలను అందించిన విశ్వనాథం విగ్రహం ఏర్పాటుకు అభ్యంతరం చెప్పడం వారి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం అని అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హఫీజూన్నీసా, యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవానీ ప్రసాద్, కౌన్సిలర్లు పందుల రోశయ్య, గింజుపల్లి వెంకటరామయ్య, తన్నీరు నాగమణి పాల్గొన్నారు.

గ్యాస్ ధరలపై నిరసనల సెగ


కంచికచర్లలో...



విసన్నపేటలో...


ఎ.కొండూరులో...


జగ్గయ్యపేటల సిపిఎం ఆధ్వర్యంలో...


జగ్గయ్యపేట ఐద్వా ఆధ్వర్యంలో...



వన్‌టౌన్‌లో...



వత్సవాయిలో...

ప్రజాశక్తి-కంచికచర్ల : కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలు తక్షణమే ఉపసంహరించాలని సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట కళ్యాణ్ డిమాండ్ చేశారు. పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా సీపీయం ఆధ్వర్యంలో గురువారం స్థానిక రైతు బజార్ సమీపంలో జాతీయ రహదారిపై ఖాళీ గ్యాస్ సిలిండర్ల తో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంచిన గ్యాస్ ధరల వల్ల నిత్యావసర సరుకుల ధరలు పెరిగి సామాన్యులపై భారం పడుతుందన్నారు. మోడీ ప్రభుత్వం లో పేదలకు ఇచ్చే సబ్సిడీలకు కోత పెడుతూ, కార్పొరేట్ల కొమ్ము కాస్తుందన్నారు. తక్షణమే పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియ నాయకులు బెజ్జం భూషణం, రాము, రామారావు , గణపతి, వీరమ్మ సుందరి, మార్తమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-నందిగామ :** సిపిఎం ఆధ్వర్యంలో గురువారం నందిగామ గాంధీ సెంటర్లో ధర్నా చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చనుమోలు సైదులు కె.గోపాల్ మాట్లాడుతూ నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటి సామాన్య ప్రజలు దుర్భరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్యాస్ ధరలు రెండు నెలల వ్యవధిలో రెండు సార్లు పెంచడం దారుణమన్నారు.నాలుగు సంవత్సరాల క్రితం వరకు రు.417 ఉన్న డొమెస్టిక్ గ్యాస్ సిలెండర్ ధర నేడు రు.1155కు పెంచటం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జి గోపి నాయక్,సయ్యద్ ఖాసిం, బచ్చులకూర లాజర్ , ఉప్పు ఉశీను, పుల్లయ్య ,వెంకయ్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఏ కొండూరు :** పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని కంభంపాడులోని సంజీవయ్య బజార్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మహిళలు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 2014లో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అప్పట్లో 400 రూపాయలు ఉన్న గ్యాస్ బండ ధర ప్రస్తుతం 1120 రూపాయలకు పెరిగిందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారాలు వేస్తూ ప్రజల సొమ్మును అదాని, అంబానీలకు దోచిపెడుతున్నట్లు ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మంకెన నరసింహారావు, సిహెచ్ వాసు, ఉదయ్, జమలమ్మ ,పి కళ్యాణి మరియు మహిళలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వత్సవాయి :** పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బి రాము డిమాండ్ చేశారు. మండల కేంద్రంయినా వత్సవాయిలోలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గ్యాస్ ధరల పెంపుపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో గ్యాస్,పెట్రోల్ రేట్లు తగ్గుతుండగా దేశంలో గ్యాస్, పెట్రోల్ ధరలు పెంచడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఏసుపోగు వెంకటరత్నం,భూతపల్లి బిక్షం,వెంకయ్య, స్థానిక మహిళలు అరుణ తిరుపతమ్మ ,జయమ్మ, సరస్వతి, సుశీల తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:**జగ్గయ్యపేట పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గురువారం సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి మాట్లాడుతూ ఇప్పటికే గృహ వినియోగానికి సబ్సిడీ కింద ఇచ్చే సిలెండర్ల సంఖ్య కుదించారనీ, ఇది పూర్తిగా పేద, మధ్యతరగతిపై దాడి తప్ప మరొకటి కాదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కోటా కష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, కాకనబోయిన లింగారావు, రామనాథం, షేక్ గౌస్ మియా, షేక్ మేరా సాహెబ్, దంతాల రాజేశ్వరి, దాసరి నాగేశ్వరరావు, కాకనబోయిన వెంకటేశ్వరరావు, బాలు పద్మ, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో గురువారం కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలపై ఐద్వా ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ గహ వినియోగానికి ఉపయోగించే సిలిండర్ పై రు.50, వాణిజ్య సిలెండర్ పై రు.350 నిర్ణయాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్ వంటి ధరలు విరిగిపోవడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మరల గ్యాస్ సిలిండర్ ల ధరలు పెంచితే దాని ఫలితంగా మిగిలిన వస్తువులు ధరలు పెరిగి మరింత భారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు సోమోజు నాగమణి, బుజ్జి, కరిమ, బచ్చి, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - వన్‌టౌన్ :** 49వ డివిజన్‌లో ఐద్వా పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా పశ్చిమ సిటీ కార్యదర్శి గాదె ఆదిలక్ష్మి మాట్లాడుతూ. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రధాని మోడీ నెల నెలా వంట గ్యాస్ ధరలను పెంచుకుంటూ పోతున్నారని మంబడిపడ్డారు. ఇక, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం నిత్యావసర సరుకుల పెరిగిపోతుంటే చోద్యం చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర సరుకులపై ప్రభుత్వ అజమాయిషీ లేకుండా పోయిందని తెలిపారు. గ్యాస్ మీద రూ. 50లు పెంచడం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలపై పెనుభారం పడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు గాదె ఆదిలక్ష్మి, రమాదేవి, వి. స్వప్న, రవణమ్మ, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - విజయవాడ రూరల్ :** గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ గురువారం నున్న లో టీడీపీ ధర్నా నిర్వహించారు. పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలు వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నున్న కమిటీ అధ్యక్షులు కలకోటి శ్రీనివాస్ రెడ్డి,దండు సుబ్రహ్మాణ్య రాజు,గంపా శ్రీనివాస్ యాదవ్, బొక్కినాల తిరుపతిరావు, కందుల లీలా కష్ణ ,కొండేటి వెంకటరత్నం, తల్లిబోయిన నరసింహారావు, ఢిల్లీ కోటయ్య ,కందుల తిరుపతిరావు,మీరంపల్లి రాంబాబు, కుక్కల సురేష్ తదితరులు పాల్గొన్నారు. **విస్సన్నపేట :** విసన్నపేట గాంధీ బొమ్మ సెంటర్లో సిపిఎం ఆధ్వర్యాన గ్యాస్ బండతో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు, మండల నాయకులు గద్దల రామకష్ణ, నక్క చిట్టిబాబు సునీల్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రీసర్వే, హౌసింగ్ పనులను వేగవంతం చేయాలి : జెసి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : కృష్ణా జిల్లాలో జరుగుతున్న రీసర్వే పనులు, భూసేకరణ, హౌసింగ్ నిర్మాణ పనులను నిర్దేశిత లక్ష్యం మేరకు పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి నుండి రీ సర్వే, భూసేకరణ, హౌసింగ్, వ్యవసాయ అనుబంధ శాఖలు, గ్రామ వార్డు సచివాలయం వ్యవస్థ, ఈ- క్రాప్ బుకింగ్ తదితర అంశాలపై.. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా.జవహర్ రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ విధానంలో సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ సంబంధిత జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ.. జిల్లాలో చేపడుతున్న భూహక్కు భూ రక్ష రీసర్వేలో భాగంగా గ్రౌండ్ వ్యాలిడేషన్, డిఎల్ఆర్ పబ్లిష్ చేయడం హక్కు పత్రాలు అందజేయడం సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. స్పందన అర్జీలపై సకాలంలో స్పందించి అర్జీదారులకు అర్థవంతమైన పరిష్కారం చూపాలన్నారు. వ్యవసాయ శాఖకు సంబంధించి రబీ వరి పంటకు ఈ క్రాపింగ్ కు సన్నద్ధం కావాలని అన్నారు. సూపర్ చెక్ ఆన్ లైన్ అందుబాటులోకి వచ్చిందని తాహసీల్దార్లు, ఆర్డీవోలు, అగ్రికల్చర్ అధికారులు తనిఖీ చేయాలని ఆదేశించారు.




ఈ సమావేశంలో డ్వామా,హౌసింగ్ పీడీ జీ.వీ. సూర్య నారాయణ, రీ సర్వే ఏడి ఎస్. గోపాల్ రాజా, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సత్యనారాయణ రాజు, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు కృష్ణా విసి అభినందనలు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కృష్ణా యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ గత నెల 10 వ తేది నుంచి 16 వ తేదీ వరకు గుజరాత్ లోని సర్దార్ పటేల్ యూనివర్సిటీ లో జరిగిన నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపులో పాల్గొని సర్టిఫికెట్స్ సాధించారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్స్ పొందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ గురువారం యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ కే. రామ మోహన రావుని కలిశారు..

జనసేన ఆవిర్భావ సభకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : ఈ నెల 14న మచిలీపట్నంలో నిర్వహించనున్న జనసేన పార్టీ ఆవిర్భావ సభ వేదిక ఏర్పాట్లు గురువారం ప్రారంభమయ్యాయి. మచిలీపట్నం - విజయవాడ జాతీయ రహదారిలో సుమ కన్వెన్షన్ సెంటర్ పక్కన 34 ఎకరాల్లో సభా వేదిక ఏర్పాట్లను ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ పూజా కార్యక్రమాల్లో జనసేన పార్టీ మచిలీపట్నం నియోజక వర్గ ఇంచార్జ్ బండి రామకృష్ణ, లంకిశెట్టి బాలాజీ , జనసేన నాయకులు పాల్గొన్నారు.



వూచా సుబ్బారావు విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-పెడన : సీనియర్ రాజకీయ నాయకులు చోడవరం మాజీ సర్పంచ్ వూచా సుబ్బారావు విగ్రహన్ని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేద వ్యాస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ దాదాపు 50 సంవత్సరాలు సుబ్బారావు ప్రజాసేవలో ఉన్నారన్నారు. ముక్కుసూటిగా మాట్లాడే ఆయన నైజం నిజాయితీగా ఉండేదని కితాబిచ్చారు. రాజకీయాల్లో నైతిక విలువలు పాటించి ఈ తరం వారికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు వేదవ్యాస్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు తనయుడు వూచా నరసింహారావు పెనుమల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు వూచా సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గరికపాటి చిన్నా తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు మరువలేనివి : బుద్ధప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న గుజ్జల రవీంద్ర

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గంలో పలు విదేశీ స్వచ్ఛంద సేవా సంస్థలు చేసిన సేవలు మరువలేనివని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ప్రశంసించారు. గురువారం గాంధీ క్షేత్రానికి వచ్చిన జర్మనీ బృందాన్ని ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ సునామీ అనంతరం అవనిగడ్డ నియోజకవర్గంలో తుఫాను కం స్కూల్ భవనాలు 225 పక్కా గృహాలు నిర్మించారని గుర్తుచేశారు. జర్మనీలో వైద్య విద్యను అభ్యసించేందుకు వెళ్లిన డాక్టర్ గుజ్జల రవీంద్ర అక్కడే స్థిరపడి మాతృభూమిపై మమకారంతో తెలుగు నాట అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. సునామీ అనంతరం నియోజకవర్గంలో ఐదు చోట్ల తుఫాను కం స్కూల్ భవనాలు నిర్మించా రన్నారు. డాక్టర్ రవీంద్ర మాట్లాడుతూ బుద్ధ ప్రసాద్ లాంటి వ్యక్తులు గాంధీయవాదులుగా రాజకీయాల్లో కొనసాగడం అభినందనీయ మన్నారు. గాంధీ క్షేత్ర కమిటీ గజ్జల రవీంద్ర, జర్మనీ బృందాన్ని ఘనంగా సత్కరించారు. పలుమార్లు రక్తదాన శిబిరాలు నిర్వహించి దివి ప్రాంత యువతలో రక్తదాన స్ఫూర్తిని నింపిన యాసం చిట్టిబాబు జన్మదిన వేడుకలు బుద్ధ ప్రసాద్ గజ్జల రవీంద్ర సమక్షంలో నిర్వహించి ఆయనకు కేకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుడ్డిగా జమిందార్, కొల్లూరి వెంకటేశ్వరరావు, ఘంటసాల రాజమోహనరావు, బండే రాఘవ, బండే కనకదుర్గ, యలవర్తి చిన్న, కోనపురెడ్డి చంద్రశేఖర్, భోగాది వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

శాంతి సౌభాగ్యాలకు కృషి చేయాలి

ప్రజాశక్తి -మొవ్వ : సనాతన సాంప్రదాయాల అనుసరించడం ద్వారానే గ్రామాలు శాంతి సౌభాగ్యాలతో విరాజిల్లుతాయని తుని తపోవనం పీఠాధిపతి శ్రీ శ్రీ సచ్చిదానంద స్వామీజీ అన్నారు. కూచిపూడిలో నాట్యా చార్యుల ఇలవేల్పుగా శతాబ్దాలుగా పూజలందుకుంటున్న శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం ఉదయం సుముహూర్తంలో త్రిపీఠంపై అమ్మవారి, పానపట్టంపై స్వామివారు,చండీశ్వరుడు నూతన విగ్రహాలను పునఃప్రతిష్ఠ చేశారు. కార్యక్రమానికి హాజరైన స్వామీజీ భక్తజనులనుద్దేశించి అనుగ్రహభాషణ చేస్తూ నాట్యానికి అధిదేవుడైన నటరాజ స్వామి కూచిపూడిలో శ్రీ రామలింగేశ్వరునిగా భక్తులను అనుగ్రహించడంతో ఈ గ్రామానికి ఇంతటి పేరుప్రఖ్యాతులు లభిస్తున్నా యన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమంలో సుమారు ఐదు వేల మంది పాల్గొని అన్నప్రసాదం స్వీకరించునట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

సంక్షేమ పథకాలతో సుపరిపాలన : వైసిపి



మాట్లాడుతున్న రవి

ప్రజాశక్తి-గన్నవరం : ప్రజల వద్దకే పరిపాలన, సంక్షేమ పథకాలు చేరువ చేయడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని, సీఎం బాటలో ఎమ్మెల్యే వంశీ అడుగులు వేస్తున్నారని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం గన్నవరం రోటరీ ఆడిటోరియంలో విద్యా వాలంటీర్లు, గృహ సారథుల గన్న వరం మండలస్థాయి సమావేశం వైసీపీ మండల అధ్యక్షులు పడమట సురేష్ అధ్యక్షతన జరిగింది. జిల్లా పరిషత్ కో -ఆప్షన్ సభ్యులు ఎండి గౌసాని మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులే గృహ సారథులు అన్నారు. విద్యా వాలంటీర్లు చేస్తున్న సేవలకు తోడ్పాటు అందించేందుకు గృహ సారథులను ఏర్పాటు చేశారని చెప్పారు. ప్రజా ప్రతినిధులు తో పాటు గృహ సారథులు, వాలంటీర్లు సమన్వయంతో పనిచేసి మళ్లీ వైసీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య మాట్లాడుతూ గ్రామీణ పరిపాలన ను ప్రతిష్ట చేయడానికి సచివాలయ వ్యవస్థను సీఎం తీసుకువచ్చారని చెప్పారు. గృహ సారథులు ప్రతి ఇంటికీ వెళాలన్నారు. పార్టీ విధి విధానాలు చెప్పాలన్నారు. రానున్న ఎన్నికలు జగన్ అధికారంలోకి రావడంతో పాటు గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎంపీపీ అనగాని రవి మాట్లాడుతూ.. సీఎం జగన్ ఆర్మీ గృహ సారథులు అన్నారు. ప్రజలను చైతన్యవంతులు చేయాల్సిన బాధ్యతను మీరు తీసుకోవాలన్నారు. గృహ సారథుల క్షేమాన్ని ఎమ్మెల్యే వంశీ చూసుకుంటారని తెలిపారు. ఈ సమావేశంలో గన్నవరం ఏయంసి చైర్మన్ అంజనీకుమారి, గన్నవరం సర్పంచ్ సౌజన్య, పార్టీ నాయ కులు గోపాలరావు, కలాం, కె.శివకుమార్, సర్పంచులు నల్లూరి వెంకటేశ్వరరావు, అట్ల నాగేశ్వరరావు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ మన్నే సుందర రావు పాల్గొన్నారు.

రవీంద్రభారతి వార్షికోత్సవ వేడుకలు


విజయవాడ: విజయవాడ రవీంద్ర భారతి స్కూల్ ప్రారంభించి 40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక బాలాజీనగర్‌లోని



బ్రాంచిలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రవీంద్రభారతి విద్యాసంస్థల చైర్మన్ వీరమాచినేని వంశీకృష్ణ మాట్లాడుతూ నేటి తరంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విలువలతో పాటు అత్యుత్తమ సాంకేతిక ప్రమాణాలతో కూడిన విద్య విద్యార్థులకు మంచి భవిష్యత్తును ఇస్తుందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడా, సాంస్కృతిక అంశాల్లోనూ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల కోసం రోజులో కొంత సమయాన్ని వారి కోసం కేటాయించాలన్నార. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ వి.శాంతి, అకడమిక్ హెడ్ రమాదేవి, జోనల్ ఇన్‌ఛార్జి సరళ, స్కూల్ ప్రిన్సిపల్ శివానంద్, ఇన్‌ఛార్జి ఎన్.నవీన్, ఎఒలు సౌమ్య, బ్లెస్సీ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా యుకెజి విద్యార్థులకు కాన్వకేషన్ డేను నిర్వహించారు.

శనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కంచికచర్ల: రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు మార్కెట్ యార్డు, సొసైటీల్లో ఏర్పాటు చేసిన



కొనుగోలు కేంద్రాల్లో పంట ఉత్పత్తులు అమ్ముకొని మద్దతు ధర పొందాలని జిల్లా మార్కెటింగ్ శాఖ మేనేజర్ నాగ మల్లిక ఈశ్వరి అన్నారు. కంచికచర్ల మార్కెట్ యార్డు, పరిటాల, గండేపల్లి సొసైటీల్లో ఏపి మార్క్ ఫెడ్, నాఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రాలను నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావుతో కలిసి గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాలు ద్వారా క్వింటా శనగలకు ప్రభుత్వం రూ.5,335 ధర కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ సాయి, ఏయంసీ ఛైర్మన్ కోటేరు మల్లేశ్వరి, వైస్ చైర్మన్ మాడుగుల శంకరరావు, సొసైటీ అధ్యక్షుడు మట్టా శ్రీనివాస్, మాగంటి వినయ్, సర్పంచ్ లు వేల్పుల సునీత, యద్దనపూడి ఆనంద జ్యోత్స్న, బొక్కా రవి కుమార్ పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు ఛైర్మన్‌గా గౌస్ మొహిద్దీన్

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఎన్టీఆర్ జిల్లా వక్ఫ బోర్డు ఛైర్మన్‌గా విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన షేక్ గౌస్ మొహిద్దీన్



నియమితులయ్యారు. గురువారం సిఎంఒ కార్యాలయంలో ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి ధనుంజయరెడ్డి చేతుల మీదుగా షేక్ గౌస్‌మొహిద్దీన్ నియామక పత్రం అందుకున్నారు. గౌస్ మొహిద్దీన్ గతంలో వైసీపీ 36వ డివిజన్ అధ్యక్షునిగా పనిచేశారు. విజయవాడ నగర వైసిపి మైనారిటీ అధ్యక్షునిగా కూడా సేవలందించారు. ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా వైసీపీ మైనార్టీ అధ్యక్షునిగా ఆయన సేవలందిస్తున్నారు. వైస్ ప్రెసిడెంట్‌గా షేక్ మహబూబ్ సుభానీ, సెక్రటరీగా షేక్ రఫీ, జాయింట్ సెక్రటరీగా షేక్ షకీల్‌ను నియమించారు.

పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: పారిశుధ్య నిర్వహణ మెరుగుదలకు ప్రజారోగ్య విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు.



రామలింగేశ్వర్‌నగర్ 15వ డివిజన్‌లో డిప్యూటీ మేయర్ బెల్లందుర్గ, మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చెల్లారావు, వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్‌తో కలిసి కమిషనర్ గురువారం పర్యటించారు. పారిశుధ్యం మెరుగుదలకు డ్రైనేజిలో మురుగు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు పారుదల ఉండే విధంగా చూడాలని శానిటరీ ఇనిస్పెక్టర్లను ఆదేశించారు. ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారుల వెంట ఎక్కడ డంపర్ బీన్‌లో చెత్త నిల్వ ఉండకుండా ప్రతి రోజు తొలగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.చంద్రశేఖర్, ఎడిహెచ్ శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ పాఠశాలల అభివృద్ధిపై దృష్టి సారించాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాథ్ విజ్ఞప్తి

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరంలోని మునిసిపల్ పాఠశాలల్లో జరిగిన నాడు-నేడు పనులు అసంపూర్తిగా ఉన్నాయని, పూర్తి స్థాయిలో పనులు అయ్యేందుకు అధికార వైసిపి, అధికారులు దృష్టి సారించాలని మాజీ కార్పొరేటర్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ డిమాండ్ చేశారు. కృష్ణలంక 21వ డివిజన్ వంగవీటి మోహన్‌రంగా ప్రత్యేక ప్రభుత్వ పాఠశాలను సిపిఎం బృందం గురువారం సందర్శించి, అక్కడ నెలకొన్న పెండింగ్ సమస్యలను విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయుల నుంచి అడిగి తెలుసుకొని పరిశీలించారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ మునిసిపల్ పాఠశాలల్లో సమస్యలు కోకొల్లలుగా ఉన్నప్పటికీ...ఆ దిశగా నాడు-నేడు పనులు నిధుల సమస్యతో పూర్తి స్థాయిలో చేయడం లేదని, ఇది ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు. ఆర్భాటంగా ప్రవేశపెట్టిన ఈ స్కీమ్ నగరంలోని మునిసిపల్ పాఠశాలల అభివృద్ధి అంతగా జరగలేదన్నారు. గత ఆగస్టులో ప్రారంభమైన నాడు-నేడు పనులు ఇప్పటి వరకు పూర్తి కాకపోవడం శోచనీయమన్నారు. తరగతి గదులు, టాయ్‌లెట్స్ నిర్మాణం జరగలేదన్నారు. ఇప్పటికే ఉన్న వాటిని తొలగించి, వాటి స్థానంలో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టలేదన్నారు. సుమారు 16 టాయ్‌లెట్స్‌ను కట్టాల్సి ఉందన్నారు. ముఖ్యంగా బాలికల పాఠశాలలో వాటి అవసరం ఎంతో ఉందన్నారు. రెండు ఎస్‌జిటి పోస్టులను భర్తీ చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే 240 మంది విద్యార్థులున్న చోట 12 మంది స్టాఫ్ ఉండాల్సి ఉండగా, కేవలం ఇక్కడ 9 మంది మాత్రమే ఉన్నారన్నారు. అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధిస్తున్న విఎం రంగా మునిసిపల్ పాఠశాలను కమ్యూనిస్టులు అధికారంలో ఉన్న కాలంలో అన్ని



వియం రంగా స్కూల్‌ను పరిశీలిస్తున్న సిపిఎం బృందం

రకాలుగా అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. ఎపిఎస్ఆర్ఎం హైస్కూల్‌లో కూడా ఇదే రకంగా సమస్యలు ఉన్నాయన్నారు. వర్షం కురిస్తే చెరువులా తయారవుతుందన్నారు. కనీస సదుపాయాలు లేక ఈ పాఠశాలలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికార వైసిపి పాలకవర్గం, అధికారులు మునిసిపల్ పాఠశాలల అభివృద్ధికి నాడు-నేడు పథకాన్ని పూర్తి స్థాయిలో వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తూర్పు సిటీ కార్యదర్శివర్గ సభ్యులు పుప్పాల కృష్ణ, నాయకులు కోరాడ రమణ, శివాజీ, గోపి తదితరులున్నారు.

సాగర్ జలాలు విడుదల చేయాలని ధర్నా



ఏటూరు మేజరు కాలవ వద్ద ధర్నా చేస్తున్న రైతులు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ, చందర్లపాడు మండలాలకు సాగర్ జలాలను విడుదల చేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. నందిగామ మండలం లింగాలపాడు, బెల్లంకొండవారిపాలెం, చెరువుకొమ్ముపాలెం, పెద్దవరం గ్రామాలలో సాగునీరు అందక ఇబ్బంది పడుతున్న రైతులు చెరువుకొమ్ముపాలెం సాగర్ కాలువ వద్ద గురువారం ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ నందిగామ, చందర్లపాడు మండలాలలో సుమారు ఐదు వేల ఎకరాలలో సాగునీరు అందక మిర్చి, పసుపు, పత్తి, మొక్కజొన్న పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేదాద్రి ఎత్తిపోతల పథకం మరమ్మతులకు నోచుకోక కునారిల్లుతుందన్నారు. గత ప్రభుత్వం మరమ్మతులకు 7 కోట్ల రూపాయలు బడ్జెట్ అవసరం ఉంటుందని అంచనా వేసినా అయినా నిధులు విడుదల చేయకపోవడంతో స్కీము మూలన పడిందన్నారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం అధికారంలో వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్న వేదాద్రి ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే చొరవ తీసుకొని వేదాద్రి ఎత్తిపోతల పథకానికి మరమ్మతులు చేపట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అప్పటివరకు సాగర్ జలాలు అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు టి.సుబ్బారెడ్డి, కె.దానయ్య, జె.రామకష్ణ, పాశం పుల్లారెడ్డి, పి.శ్రీనివాసరెడ్డి, పాశం ఉపేందరరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సయ్యద్ ఖాసిం, సిఐటియు నాయకులు కె.గోపాల్, వి.ఏసోబు, గోపినాయక్ పాల్గొన్నారు.



హక్కుల కోసం పోరాడాలి : ఐద్వా

ప్రజాశక్తి-సింగ్‌నగర్: మహిళా దినోత్సవం సందర్భంగా 58వ డివిజన్ వడ్డెర కాలనీలో ఐద్వా, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది రాధ, ఐద్వా జిల్లా కార్యదర్శి శ్రీదేవి మాట్లాడుతూ మహిళలు వారి హక్కుల కోసం పోరాడాలలన్నారు. అనేర పోరాటాల ఫలితంగానే ఎనిమిది గంటల పని, కార్మిక చట్టాలు అమల్లోకి వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సెంట్రల్ కార్యదర్శి జి.ఝాన్సీ, ఎస్.కె.నిజాం దేవికుమారి, విజయలక్ష్మి, మాధవి, కాశమ్మ , సుగుణ, పద్మశ్రీ పాల్గొన్నారు.

25న బ్యూటీ పెజెంట్ పోటీలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

మహిళా సాధికారత, సామాజిక అభివృద్ధి లక్ష్యాలతో మిస్, మిసెస్ బ్యూటీ పెజెంట్ పోటీలను ఈ నెల 25వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆర్కారిస్ సంస్థ నిర్వాహకులు డాక్టర్ హిమాంశు తివారి తెలిపారు. ఏలూరు రోడ్డులోని ఓ హోటల్‌లో పోటీలకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమ గురువారం జరిగింది. ఈ సందర్భంగా తివారి మాట్లాడుతూ సామాజిక బాద్యత, దృఢమైన వ్యక్తిత్వం కలిగిన వారిని గుర్తించి, అంతర్జాతీయ స్థాయిలో స్ఫూర్తిప్రదాతలుగా నిలబెట్టే వేదికగా బ్యూటీ పెజెంట్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. మిసెస్ యూనివర్స్ సౌత్ ఈస్ట్ ఏషియా వి.వి. మంజుల కుమారి మార్గదర్శకత్వంలో ఆర్కారిస్ సంస్థ నిర్వహిస్తుందన్నారు. నాలుగు విభాగాల్లో



జరిగే ఈ పోటీల్లో 18 నుండి 65 ఏళ్ల వయసు వారు ఎవరైనా పాల్గొనవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రావణి మీడియా అధినేత శ్రావణి వెన్నం, అనూ హాస్పటల్స్ డైరెక్టర్ డాక్టర్ కె.శ్రీదేవి, శ్రీ వాణి కన్‌స్ట్రక్షన్స్ చైర్మన్ మూల్పూరి సురేంద్ర, యాపిల్ హెల్త్ కేర్ సెంటర్ అధినేత డాక్టర్ రాంచంద్ చిలకపాటి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కంచికచర్ల: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత క్రమంలో నిధులు మంజూరు చేస్తున్నట్లు నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు అన్నారు. మండల పరిషత్ నిధులు రూ.18 లక్షల అంచనా వ్యయంతో 6వ సెగ్మెంట్ పరిధిలో సిసి రోడ్లు, కల్వర్టుల నిర్మాణ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాసరావు, ఎంపీపీ మలక్ బషీర్, ఏఎంసీ వైస్ చైర్మన్ మాడుగుల శంకరరావు పాల్గొన్నారు. గండేపల్లి నుండి వీరులపాడు మండలం జమ్మవరం వరకు 4.2 కిలో మీటర్ల మేర రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. సర్పంచ్ బొక్కా రవి కుమార్, ఎంపిపి షేక్ బషీర్, వైస్ ఎంపిపి బండి మల్లిఖార్జన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పంటలు ఎండిపోతున్నా పట్టించుకోరా?

రైతు సంఘం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయులు

ప్రజాశక్తి-మైలవరం, ఎ.కొండూరు, గంపలగూడెం

జమలాపురం, మైలవరం మేజర్‌లకు సాగర్ జలాలు రాకపోవడంతో పంటలు ఎండిపోతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మైలవరం, జమలాపురం మేజర్‌ల కు వెంటనే సాగర్ జలాలను విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మైలవరం మేజర్ ఎన్ఎస్‌పి కాలువ, ఎ.కొండూరు తండా, జమలాపురం మేజర్ కాలువలను గురువారం రైతు సంఘం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ పెట్టుబడులు రాక రైతులు అప్పుల పాలవుతున్నారన్నారు. సకాలంలో సాగర్ జలాలను అందించడంలో పాలకులు, అధికారులు విఫలమయ్యారన్నారు. పంటలు ఎండిపోతుంటే ఆదుకోవాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తోందన్నారు. గత మూడు సంవత్సరాలుగా నీరు వదలకపోవడం వల్ల జమలాపురం మేజర్ కాలువ పరిధిలో ఉన్న పంట పొలాలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని ముచ్చినపల్లి, ఎ.కొండూరు తండా, కనుమూరు, అనుములలంక, వినగడప గ్రామాలకు చెందిన రైతులు ఆర్థికంగా నష్టపోయి అప్పుల పాలయ్యారన్నారు. ఈ



కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా రైతు సంఘం నాయకుడు శనగల రామకృష్ణారెడ్డి, వజ్రాల వెంకటరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పానెం ఆనందరావు, రైతు సంఘం ఎ.కొండూరు మండల కార్యదర్శి ఆళ్ల అమ్మిరెడ్డి, పంబి వెంకటేశ్వరరావు, సోమ యోహాను, సిఐటియు ఎ.కొండూరు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలోత్సవ వేడుకలు

కోడూరు : కోడూరు మండల విద్యా కుటుంబం ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎంఆర్‌సి కార్యాలయం వద్ద కోడూరు మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కలిపి బాలోత్సవ వేడుకలు నిర్వహించారు. మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలల విద్యార్థులచే వివిధ



సభలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిలుగా అవనిగడ్డ నియోజకవర్గం శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు, జిల్లా పరిషత్ చెర్మన్ ఉప్పల హారిక, దివి మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరవు పాల్గొన్నారు. ఉప్పాల హారిక మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాడు–నేడు పథకం ద్వారా అభివృద్ధి చేశారన్నారు. అమ్మ ఒడి పథకం ద్వారా ప్రతి చిన్నారి బడికి వచ్చేలా చేసి విద్యార్థులు ఉన్నతికి తోడ్పాటున అందిస్తున్నారన్నారు. భవిష్యత్తులో చదువుకునే విద్యార్థుల కోసం ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపట్టడానికి సన్నాహాలు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ వివిధ కార్యక్రమాలలో ఉత్తమ ప్రతిభను కనపరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదగా ఆయా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల పరిషత్ అధ్యక్షురాలు కొండవీటి వెంకట కుమారి, జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, కోడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ వెన్నా షైనీ, కోడూరు మండల వైసిపి అధ్యక్షుడు పి.మాధవరావు, వైసిపి జిల్లా రైతు విభాగం కార్యదర్శి కొండవీటి వెంకట నారాయణరావు, బడే హేమ గంగాధర్, కడవకొల్లు శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారి రామదాసు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ లు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మెడికల్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీనివాసరావు, బాబూరావు

కలెక్టరేట్ (కృష్ణా): కష్ణాజిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ (మచిలీపట్నం) నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కె ఎస్



నూతన కమిటీ ప్రతినిధులు

ఆర్ మూర్తి తెలిపారు. అధ్యక్ష కార్యదర్శులుగా ఆకూరి శ్రీనివాసరావు, కార్యదర్శిగా పి.బాబూరావు, ఉపాధ్యక్షులుగా ఎండి హాఫిజ్,కోశాధికారి వై వి.సారథి, కార్యవర్గ సభ్యులుగా ఎం వి రమణ, ఎం.ఎన్.కోటేశ్వరరావు, పి.వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారని తెలిపారు.

యాసం చిట్టిబాబు పుట్టినరోజు వేడుకలు

అవనిగడ్డ : చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద భారీ కేకును చిట్టిబాబు చేత కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను గజమాలతో అభిమానులు పార్టీ కార్యకర్తలు సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ చిట్టి బాబుకు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం ఆధ్వర్యంలో మెకానిక్ బాలు ఆధ్వర్యంలో పలుచోట్ల చిట్టిబాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, ఘంటసాల రాజమోహన్‌రావు, లుక్కా శ్రీనివాసరావు, యలవర్తి చిన్నా, బర్మా శ్రీనివాసరావు, బండి నాగ వెంకట కనకదుర్గ, తలసిల స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు మెకానిక్ బాలకృష్ణ నిర్వహించిన కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు పాల్గొన్నారు.

పరిశ్రమలతో ఉపాధి కోర్సుల అనుసంధానం

ఎపి ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

విద్యారంగంలో ఉన్నత విద్యలో పరిశ్రమలతో ఉపాధి కోర్సులను అనుసంధానం చేయటం ద్వారా విద్యార్థులకు ఉ జ్వల భవిష్యత్తును ఏర్పాటుచేయొచ్చునని ఎపి ఉన్నత విద్యా మండలి చైర్మన్ కె.హేమచంద్రారెడ్డి అన్నారు. కృష్ణా యూనివర్సిటీలోని డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో 'అకడమిక్ లీడర్‌షిఫ్ అండ్ మేనేజ్‌మెంట్ ఇన్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్



సదస్సు ప్రారంభంలో జ్యోతిప్రజ్వలన చేస్తున్న విసి కె.రామ్మోహనరావు

ఎ గ్లోబలైసెడ్ ఎకనామిక్ ఎరా–పర్స్పెక్టివ్స్ అండ్ ఛాలెంజస్' అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరిగే సదస్సు ప్రారంభోత్సవ సభకు యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ కె.రామమోహనరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హేమచంద్రారెడ్డి మాట్లాడారు. విద్యా విధానం ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా మారాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. యూనివర్సిటీ అనేది సమాజానికి దిక్సూచిగా వుండాలన్నారు. విద్యాభ్యాసం విద్యార్థికి ప్రేరణాత్మకంగా సాగాలన్నారు. కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ కె.రామ మోహనరావు మాట్లాడుతూ వేగంగా మారుతున్న ప్రపంచ అవసరాలకు అనుగుణంగా విద్యా సంస్థలు, పరిశోధకులు కొత్త విషయాలు కనుగొని మరింత అభివృద్ధికి దోహద పడాలన్నారు. ప్రస్తుతం నాల్గో దశ పారిశ్రామిక విప్లవంలో ఉన్నామన్నారు. ప్రొఫెసర్ బి.రాజశేఖర్ మాట్లాడుతూ విద్య విద్యార్థి సమగ్రాభివృద్ధికి దోహద పడాలన్నారు. బోధనాంశాలలో నే నైపుణ్యాలను మిళితం చేసి విద్యార్థులకు విద్యను అందించాలన్నారు. కష్ణా యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ వెంకయ్య ముఖ్య ఉపన్యాసం చేశారు. ప్రొఫెసర్ రాజశేఖర్, ప్రొఫెసర్ కృష్ణ మోహన్ 'థిమెటిక్ ఏరియాస్'పై ఉపన్యసించారు. యూనివర్సిటీ రెక్టార్ డి.సూర్యచంద్రరావు మాట్లాడుతూ ఉన్నత విద్యలో వస్తున్న మార్పులపై విషయ పరిజ్ఞానం పెంపొందించుకోవటానికి ఇలాంటి సదస్సులు దోహదపడతాయన్నారు. ఈ సదస్సులో వివిధ కాలేజీల విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సదస్సులో బిజినెస్ అండ్ మేనేజ్‌మెంట్ అధ్యాపకులు డాక్టర్ సిహెచ్. జయశంకర ప్రసాద్, డాక్టర్ ఎం.శ్రావణి, డాక్టర్ పద్మజ, జ్ఞానేశ్వరి, శంకర సిద్దార్థ, డాక్టర్ జగదీశ్ పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు సిఎం జగన్ ప్రాధాన్యత

పమిడిముక్కల జడ్‌పిటిసి వెంకట రమణ కుమారి

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మహిళల సంక్షేమానికి నిరంతరం ప్రాధాన్యత ఇవ్వటం ద్వారా వారి అభ్యున్నతికి కృషిచేస్తున్నారని పమిడిముక్కల జెడ్పీటీసీ సభ్యురాలు యేనుగు వెంకటరమణకుమారి చెప్పారు. పమిడిముక్కల మండలంలోని తాడంకిలో ఆమె ప్రజాశక్తితో మాట్లాడారు. నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా వైఎస్సార్ జగనన్నకాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా వైసీపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. నవరత్న పథకాల ద్వారా అన్ని తరగతుల ప్రజల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం నిరంతరం



కృషిచేస్తోందన్నారు. వ్యవసాయ రంగంలో రైతులకు పెద్దపీట వేసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది వైసీపీ ప్రభుత్వమేనన్నారు. నాడు–నేడు ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేశామన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేసిందన్నారు. ఆర్ బి కే కేంద్రాల ద్వారా రైతులకు రావాల్సిన సబ్సిడీలపై విత్తనాలు, యంత్ర పరికరాలు, ఎరువులను సకాలంలో అందిస్తోందన్నారు. పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార్ గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరిస్తున్నారన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలందరికీ ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో వైసిపి నేత కోటిరెడ్డి ఆత్మహత్య

తోట్లవల్లూరు : తోట్లవల్లూరు మండలంలోని దేవరపల్లి గ్రామ పిఎసిఎస్ అధ్యక్షుడు, సీనియర్ వైసీపీ నేత ఎలికారెడ్డి కోటిరెడ్డి(71) గురువారం ఆత్మహత్య చేసుకున్నారు. ఎస్సై జి.రమేష్ తెలిపిన వివరాల ప్రకారం కోటిరెడ్డి ఆర్థిక ఇబ్బందుల వల్ల మనస్థాపానికి గురై పసుపు నిల్వ వేయడానికి వాడే మందులను సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డారని తెలిపారు. భార్య వెంకటరత్నకుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. కోటిరెడ్డికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. 12 సంవత్సరాల నుంచి ప్రస్తుతం వరకు కోటిరెడ్డి దేవరపల్లి పిఎసిఎస్ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. గతంలో గ్రామ అభివృద్ధి కోసం తన సొంత భూమి ఎకరం పొలాన్ని దానం చేశారు. ఈ భూమిలో ప్రస్తుతం సచివాలయ నిర్మాణం పూర్తికాగా ఉన్నత పాఠశాల,ఆర్.బి.కె కేంద్రం, వెల్నెస్ సెంటర్లు నిర్మాణ దశలో ఉన్నాయి.



గ్యాస్ ధరలపై నిరసనల వెల్లువ

ప్రజాశక్తి-యంత్రాంగం

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరుతూ సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా పలుచోట్ల గురువారం నిరసన కార్యక్రమాలు జరిగాయి. కలెక్టరేట్ (కృష్ణా) : పేదలను కొట్టి పెద్దలకు పెట్టేలా కేంద్రంలోని బీజేపీ పాలన సాగుతోందని సీపీఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు విమర్శించారు. గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని



గన్నవరంలో



మోపిదేవిలో



ఉంగుటూరులో

డిమాండ్‌చేస్తూ సిపిఎం మచిలీపట్నం నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బుట్టాయిపేట సెంటర్లో ధర్నా నిర్వహించారు. నరసింహారావు మాట్లాడుతూ వంటగ్యాస్ రూ.50, కమర్షియల్ సిలిండర్ రూ.350 పెంచిన పాపం కేంద్ర ప్రభుత్వానిదేనన్నారు. రూ.450 ఉన్న గ్యాస్ సిలిండర్‌ను బిజెపి అధికారం లోకి వచ్చిన ఈ 9సంవత్సరాల్లో రూ.1125 పెంచిందన్నారు. సిపిఎం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, జిల్లా సీనియర్ నాయకులు కొడాలి శర్మ, ఆర్సీపీ రెడ్డి, పి ధనశ్రీ, సిహెచ్ జయరావు, కే సుజాత, కెవి గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు. **గన్నవరం :** సిపిఎం గన్నవరం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. సిపిఎం కార్యాలయం నుండి పార్టీ కార్యకర్తలు గ్యాస్ బండ నెత్తిమీద పెట్టుకుని, జెండాలు పట్టుకుని జాతీయ రహదారిపై నిరసన తెలిపారు. సిపిఎం నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు మాట్లాడారు. సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు, పార్టీ నాయకులు మిరప నాగేశ్వరరావు, సూరగాని సాంబశివరావు, కళ్ళం రాంబాబు, మూర్తి, సాంబశివరావు, జాస్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ఉంగుటూరు :** సిపిఎం ఆధ్వర్యంలో ఉంగుటూరు మండలం పెద్ద అవుటపల్లిలో మహిళలు నిరసన తెలిపారు. సిపిఎం నాయకులు సీతారామ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ :** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఐద్వా ఆధ్వర్యంలో పట్టణంలో మహిళలు నిరసన తెలిపారు. ఐద్వా కార్యదర్శి రజిని మాట్లాడారు. మార్తమ్మ, మాతంగి పద్మావతి, జయమణి, జి.లక్ష్మి, సౌదామణి తదితరులు పాల్గొన్నారు. మోపిదేవి: పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్‌చేస్తూ సిపిఎం, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మోపిదేవి లో నిరసన వ్యక్తం చేశారు. సిపిఎం మండల కార్యదర్శి బండి అదిశేషు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోసూరు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ :** కేంద్ర ప్రభుత్వం తాజాగా పెంచిన వంట గ్యాస్ ధరలు తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్‌చేస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గ్యాస్ బండకు పాడిగట్టి ఊరేగించి నిరసన తెలిపారు. గురువారం పార్టీ కార్యాలయం నుండి గ్యాస్ బండను పాడిగట్టి పురవీధుల్లో ఊరేగించి పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలంటూ నినాదాలు చేశారు. తెలుగు మహిళా నాయకులు తలసిల స్వర్ణలత, బండే కనకదుర్గ, విశ్వనాథపల్లి పాప, యుగంధరి, మొర్ల విజయలక్ష్మి, పైడిపాముల కృష్ణకుమారి, టిడిపి నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, బర్మా శ్రీనివాసరావు, అన్నపురెడ్డి లక్ష్మీనారాయణ, ఘంటసాల రాజమోహనరావు తదితరులు పాల్గొన్నారు.



గుడివాడలో

అర్జునుడుకు చంద్రబాబు నివాళి

(మొదటి పేజీ తరువాయి)

ఎంఎల్‌ఎ బోడే ప్రసాద్, పలువురు టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అర్జునుడు భౌతికకాయం వద్ద నివాళు లర్పించారు. మాజీ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్, సిపిఎం మచిలీపట్నం కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం, గన్నవరం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు తదితరులు బచ్చుల మృతికి సంతాపం తెలిపారు. మచిలీపట్నంలో బచ్చుల సంతాపం సభ నిర్వహించారు. గన్నవరంలోని టిడిపి కార్యాలయంలో ప్రజల సందర్శనార్థం శుక్రవారం ఉదయం 9 గంటలకు వరకు ఆయన భౌతికకాయాన్ని ఉంచుతారు.

నేడు బందరులో వ్యాపార సంస్థలు మూసివేత

అర్జునుడు మతికి సంతాపంగా శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల వరకు మచిలీపట్నంలోని వ్యాపార సంస్థలు, షాపులు మూసివేయనున్నట్లు కష్ణాజిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీస్ అధ్యక్ష కార్యదర్శులు మద్దుల గిరీష్ కుమార్, పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వర రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

లోకేష్ సంతాపం

అర్జునుడు మృతికి టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు కె.అచ్చెన్నాయుడు, కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు, నెట్టెం రఘురామ్ తదితరులు తీవ్ర సంతాపం తెలిపారు. ఆయన పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. మచిలీపట్నానికి చెందిన బచ్చుల గురువారం విజయవాడ రమేష్ ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం, సీపూడి

టెండరు ప్రకటన

తేది. 02-03-2023

కృష్ణాజిల్లా, గుడివాడ మండలం, సీపూడి గ్రామ పంచాయతీ నందు 2023-24 సంవత్సరమునకు అనగా ది.01-04-2023 నుండి 31-03-2024 వ తేది వరకు ఈ దిగువ షెడ్యూల్‌లో చూపిన ప్రకారం కాంట్రాక్టు లేబరు పద్ధతిపై పని చేయుటకు వ్యక్తిగత సేవలు అవసరమైనందున సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ది.10-03-2023 వ తేదీ ఉదయం గం॥ 10-00 ని॥ నుండి గం॥11.00ని॥ల వరకు గ్రామ పంచాయతీ కార్యాలయమునందు స్వీకరించబడును. తిరిగి అదేరోజు మధ్యాహ్నం గం॥11-10ని॥లకు అప్పటికి హాజరైన టెండరు దారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరులో పాల్గొనదలచినవారు నిర్ణయించిన ధరావత్తు చెల్లించి పాల్గొనవచ్చును. ప్రభుత్వం వారి షరతులకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. మిగిలిన వివరములకు పంచాయతీ కార్యాలయం పనిచేయు వేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరం	పనికాలము	ధరావత్తు
1.	రక్షిత మంచినీటి సరఫరా పథకం నిర్వహణకు ఒక వ్యక్తి సేవలు(1)	1-4-2023 నుండి 31-3-2024 వరకు	రూ. 1000/-లు
2.	వీధి విద్యుత్ దీపముల నిర్వహణ పనులకు ఒక వ్యక్తి సేవలు(1)	〃	రూ. 1000/-లు

గమనిక: 1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వబడును.
2. పంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును.
3. టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.

సం// యక్కటి తాతారావు
పంచాయతీ కార్యదర్శి
సీపూడి గ్రామ పంచాయతీ

గ్రామ పంచాయతీ కార్యాలయం, రామనపూడి

టెండరు ప్రకటన

ఆర్‌సినెం.నిల్/2023 **తేది. 28-02-2023**

కృష్ణాజిల్లా గుడివాడ మండలం రామనపూడి గ్రామ పంచాయతీ నందు ఈ దిగువ షెడ్యూల్‌లో చూపిన ప్రకారం కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ది. 01-04-2023 నుండి 31-03-2024 వ తేదీ వరకు పని చేయుటకు గాను ది.06-03-2023 వ తేది ఉదయం గం॥ 10-00 నుండి గం॥ 11.30ని॥ వరకు సీల్డు టెండర్లు సదరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ, లేక వారి అనుమతి పొందిన వారిచేగానీ స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం గం॥12-00ని॥లకు అప్పటికి హాజరైన టెండరు దారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు నిర్ణయించిన ధరావత్తు లేదా సాల్వెన్సీ సర్టిఫికెట్ చెల్లించి టెండరు దాఖలు చేయవలెను. ప్రభుత్వం వారి షరతులకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. మిగిలిన వివరములకు కార్యాలయం పనిచేయు వేళలందు పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరం	పనికాలము	ధరావత్తు
1.	రక్షిత మంచినీటి సరఫరా పథకం నిర్వహణకు ఒక వ్యక్తి సేవలు (1)	1-4-2023 నుండి 31-3-2024 వరకు	రూ. 1000/-లు
2.	పారిశుధ్య పని మరియు ఇతర ఆఫీసు పనులు చేయుటకు ఒక వ్యక్తి సేవలు(1)	〃	రూ. 1000/-లు

గమనిక: 1, గతంలో అనుభవం ఉన్న వారికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వబడును. 2. పంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును. 3. టెండర్లు స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయతీకి పూర్తి అధికారం కలదు.

సం// మీగడ మురళీధర్
సర్పంచ్
గ్రామ పంచాయతీ, రామనపూడి

సం// ఆర్.వి కృష్ణ
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ, రామనపూడి.

గ్రామ పంచాయితి కార్యాలయం, గండ్రాయి

జగ్గయ్యపేట మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.

ఆర్ఓసి నెం. 1/2022-23 **టెండర్ ప్రకటన** తేది : 01-03-2023

ఎన్‌టిఆర్‌జిల్లా, జగ్గయ్యపేట మండలం, గండ్రాయి గ్రామ పంచాయితి నందు ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండరు ది. 13-03-2023 తేదీ మధ్యాహ్నం 12 గం.ల వరకు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 3 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయములు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వరుస క్రమం	పనివివరాలు	కాలపరిమితి	ధరావత్తు
1.	మంచినీటి నిర్వహణ-ఒక్కరు	01-04-2023 నుండి 31-03-2024	
2.	పారిశుధ్య పనులు-7 వ్యక్తులు	01-04-2023 నుండి 31-03-2024	5,000/-
3.	వీధి దీపములు నిర్వహణ-ఒక్కరు	01-04-2023 నుండి 31-03-2024	

గమనిక : గతంలో అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయితి నిధులు నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితి వారికి పూర్తి అధికారం కలదు.

కొత్తపల్లి లూర్దుమేరి
సర్పంచ్
గ్రామ పంచాయితి గండ్రాయి
జగ్గయ్యపేట మండలం, కృష్ణాజిల్లా

బి.జగ్గయ్య,
పంచాయితి కార్యదర్శి,
గ్రామ పంచాయితి గండ్రాయి
జగ్గయ్యపేట మండలం, కృష్ణాజిల్లా

గ్రామ పంచాయితి కార్యాలయం, షేర్‌మహమ్మద్‌పేట

జగ్గయ్యపేట మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.

ఆర్ఓసి నెం. 2/2022-23 **టెండర్ ప్రకటన** తేది : 01-03-2023

ఎన్‌టిఆర్‌జిల్లా, జగ్గయ్యపేట మండలం, షేర్‌మహమ్మద్‌పేట గ్రామ పంచాయితి నందు ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండరు ది. 13-03-2023 తేదీ మధ్యాహ్నం 12 గం.ల వరకు స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం 3 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయములు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వరుస క్రమం	పనివివరాలు	కాలపరిమితి	ధరావత్తు
1.	మంచినీటి నిర్వహణ-ఒక్కరు	01-04-2023 నుండి 31-03-2024	
2.	పారిశుధ్య పనులు-7 వ్యక్తులు	01-04-2023 నుండి 31-03-2024	5,000/-
3.	వీధి దీపములు నిర్వహణ-ఒక్కరు	01-04-2023 నుండి 31-03-2024	

గమనిక : గతంలో అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయితి నిధులు నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితి వారికి పూర్తి అధికారం కలదు.

సం/- కె.శ్రీనివాసరావు,
ఎ.ఇ. పిఆర్
ప్రత్యేకాధికారి
జగ్గయ్యపేట మండలం, కృష్ణాజిల్లా

సం/- సిహెచ్.వి.నాగేశ్వరరావు
పంచాయితి కార్యదర్శి,
గ్రామ పంచాయితి షేర్‌మహమ్మద్‌పేట
జగ్గయ్యపేట మండలం, కృష్ణాజిల్లా

వంశీ ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-గన్నవరం (ఉంగుటూరు)

ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామానికి చెందిన బీఎస్సీ నర్సింగ్ విద్యార్థిని సొంగ నాగేశ్వరరావు కుమార్తె రాశికి ఫీజు నిమిత్తం రూ.25వేలు ఆర్థిక సహాయాన్ని గన్నవరం శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ ఇచ్చారు. ఆత్కూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు అర్నేపల్లి సింహాచలం, మల్లాది చక్రి, సొంగ నాగేశ్వరరావు, సొంగ మేరమ్మ, సొంగ వినయ్, కోట చంటి, భూతపాటి ఆశీర్వాదం, షరీఫ్, సాయి బాబు చేతుల మీదుగా ఈ మొత్తాన్ని గురువారం అందజేశారు. అడిగిన వెంటనే తనకు సహాయం అందించిన ఎమ్మెల్యే వంశీకి రాశి కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్‌బికెకు శంకుస్థాపన

ప్రజాశక్తి-మోపిదేవి

మోపిదేవి మండల పరిధిలోని కొక్కిలిగడ్డలో రైతు భరోసా కేంద్రానికి పంచాయతీ సర్పంచ్ దిడ్ల జానకి రాంబాబు, ఉప సర్పంచ్ ముమ్మనేని బాబురావు శంకుస్థాపన చేశారు. ఉపాధి హామీ పథకం నిధులు రూ.17.50 లక్షలతో ఈ పనులు ప్రారంభించినట్లు గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ పైడిపాముల ప్రభాకర్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి కొల్లిపర రామ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ కార్యదర్శి వాకా రవికుమార్, ఉపాధి హామీ పథకం ఏపీవో సాదు మజ్ను, టెక్నికల్ అసిస్టెంట్ హరిబాబు నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ తూము ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. రైతుల కోసం నిర్మిస్తున్న రైతు భరోసా కేంద్రం భూమి పూజ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు ఎవరూ పాల్గొనక పోవడం గమనార్హం. అలాగే హెల్త్, వెల్నెస్ సెంటర్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. వైద్య ఆరోగ్య శాఖ నిధులు 50 శాతం, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ 50 శాతం నిధులు రూ. 21 లక్షలతో పనులు నిర్వహిస్తున్నట్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రభాకర్ వెల్లడించారు.

టూరిజం అండ్ గైడెన్స్‌పె గెస్ట్ లెక్చర్

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగం ఆధ్వర్యంలో టూరిజం అండ్ గైడెన్స్ బెస్ట్ కోర్స్ ఫర్ జాబ్ అపార్టునిటీస్ పై గెస్ట్ లెక్చర్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఉమారాణి అధ్యక్షత వహించారు. రేపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకులు, కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ ఏర్పాటుచేసిన టి వో టి ప్రోగ్రాం టూరిజం అండ్ గైడెన్స్‌కి మాస్టర్ ట్రైనర్‌గా వ్యవహరించిన డాక్టర్ ఎం దాసు ముఖ్య అతిథిగా సందేశం ఇచ్చారు. టూరిజం రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాలపై వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె వి శాంతకుమారి, అధ్యాపకుల, విద్యార్థులు పాల్గొన్నారు. డాక్టర్ ఎం దాసును ఘనంగా సత్కరించారు.

అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి-గుడివాడ

స్థానిక నాగవరప్పాడులోని కెపిఆర్ అపార్టమెంట్‌లో గురువారం షార్ట్ సర్క్యూటుతో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. అగ్నిమాపక శాఖ అధికారి తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని నాగవరప్పాడు సమీపంలోని లింగవరంరోడ్డులో కెపిఆర్ అపార్ట్మెంట్లో షార్ట్ సర్క్యూట్ సంభవించిందన్నారు. అపార్ట్మెంట్‌లోని కరెంటు మీటర్లు ఉన్న ప్యానెల్ బోర్డు ఒక్కసారిగా కాలిపోయిందన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం, తట్టివర్రు

టెండరు ప్రకటన

ఆర్‌సినెం.నిల్/2023 **తేది. 28-02-2023**

కృష్ణాజిల్లా గుడివాడ మండలం తట్టివర్రు గ్రామ పంచాయతీ నందు ఈ దిగువ షెడ్యూల్‌లో చూపిన ప్రకారం కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ది. 01-04-2023 నుండి 31-03-2024 వ తేది వరకు పని చేయుటకు గాను ది.14-03-2023 వ తేది ఉదయం గం॥ 10.00 ని॥ల నుండి మధ్యాహ్నం గం॥ 11-30 ని॥ వరకు సీల్డు టెండర్లు సదరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ, లేక వారి అనుమతి పొందిన వారిచేగానీ స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం గం॥12-00ని॥లకు అప్పటికి హాజరైన టెండరు దారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు నిర్ణయించిన ధరావత్తు లేదా సాల్వెన్సీ సర్టిఫికెట్ చెల్లించి టెండరు దాఖలు చేయవలెను. ప్రభుత్వం వారి షరతులకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. మిగిలిన వివరములకు కార్యాలయం పనిచేయు వేళలందు పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరం	పనికాలము	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా పథకం నిర్వహణ మరియు ఇతర పంచాయతీ విధుల నిర్వహణకు ఒక వ్యక్తి సేవలు(1)	01-4-2023 నుండి 31-3-2024 వరకు	రూ. 1000/-లు
2,	వీధి లైట్ల రిపేరు ఎలక్ట్రీషియన్ ఒక వ్యక్తి సేవలు(1)	〃	రూ.1000/-లు
3.	పారిశుధ్య పనినిమిత్తం స్వీపరు పోస్టు(1) ఒక వ్యక్తిసేవలు	〃	రూ.1000/-లు

గమనిక: 1, గతంలో అనుభవం ఉన్న వారికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వబడును. 2, అనుభవ సర్టిఫికెట్ జత పర్చవలెను. 3, పంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును. 4, టెండర్లు స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయతీకి పూర్తి అధికారం కలదు.

సం// గండి నిర్మలకుమారి
సర్పంచ్,
తట్టివర్రు గ్రామ పంచాయతీ

సం// ఆర్.వి కృష్ణ
పంచాయతీ కార్యదర్శి
తట్టివర్రు గ్రామ పంచాయతీ

గ్రామ పంచాయితీ కార్యాలయం, చిరిచింతల

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి నెం : నిల్/2023 **తేదీ : 28.02.2023**

కృష్ణాజిల్లా, గుడివాడ మండలం, చిరిచింతల గ్రామ పంచాయితీ నందు ఈ దిగువ షెడ్యూల్‌లో చూపిన ప్రకారం కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ది. 01-04-2023 నుండి 31-03-2024 వ తేదీ వరకు పని చేయుటకు గాను ది.06-03-2023 వ తేదీ మధ్యాహ్నం 2-00 ని॥ నుండి గం.3-30 వరకు సీల్డు టెండర్లు సదరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ, లేక వారి అనుమతి పొందిన వారిచేగానీ స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం 4-00 గం.లకు అప్పటికి హాజరైన టెండరు దారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు నిర్ణయించిన ధరావత్తు లేదా సాల్వెన్సీ సర్టిఫికెట్ చెల్లించి టెండరు దాఖలు చేయవలెను. ప్రభుత్వం వారి షరతులకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. మిగిలిన వివరములకు కార్యాలయం పనిచేయు వేళలందు పంచాయితీ కార్యదర్శిని అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరం	పనికాలము	ధరావత్తు
1.	రక్షిత మంచినీటి సరఫరా పథకం నిర్వహణకు ఒక వ్యక్తి సేవలు (1)	1-4-2023 నుండి 31-3-2024 వరకు	రూ. 1000/-లు

గమనిక : 1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వబడును. 2. పంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును. 3. టెండర్లు స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితీకి పూర్తి అధికారం కలదు.

సం// తోట వీరరామయ్య
సర్పంచ్
చిరిచింతల గ్రామ పంచాయితీ

సం// ఆర్.వి.కృష్ణ,
పంచాయితీ కార్యదర్శి
చిరిచింతల గ్రామ పంచాయితీ

గ్రామ పంచాయితి కార్యాలయం, పోచంపల్లి

జగ్గయ్యపేట మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.

ఆర్ఓసి నెం. 3/2022-23 **టెండర్ ప్రకటన** తేది : 01-03-2023

ఎన్‌టిఆర్‌జిల్లా, జగ్గయ్యపేట మండలం, పోచంపల్లి గ్రామ పంచాయితి నందు ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండరు ది. 14-03-2023 తేదీ మధ్యాహ్నం 12 గం.ల వరకు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 3 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయములు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వరుస క్రమం	పనివివరాలు	కాలపరిమితి	ధరావత్తు
1.	మంచినీటి నిర్వహణ-ఒక్కరు	01-04-2023 నుండి 31-03-2024	
2.	పారిశుధ్య పనులు-3 వ్యక్తులు	01-04-2023 నుండి 31-03-2024	5,000/-
3.	వీధి దీపములు నిర్వహణ-ఒక్కరు	01-04-2023 నుండి 31-03-2024	

గమనిక : గతంలో అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయితి నిధులు నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితి వారికి పూర్తి అధికారం కలదు.

సం/- బూతుకూరి లక్ష్మీ
సర్పంచ్
గ్రామపంచాయతీ పోచంపల్లి
జగ్గయ్యపేట మండలం, కృష్ణాజిల్లా

సం/- బి.జగ్గయ్య
పంచాయితి కార్యదర్శి,
గ్రామ పంచాయితి, పోచంపల్లి
జగ్గయ్యపేట మండలం, కృష్ణాజిల్లా

గ్రామ పంచాయితి కార్యాలయం, గౌరవరం

జగ్గయ్యపేట మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.

ఆర్ఓసి నెం. 4/2022-23 **టెండర్ ప్రకటన** **తేది : 01-03-2023**

ఎన్‌టిఆర్‌జిల్లా, జగ్గయ్యపేట మండలం, గౌరవరం గ్రామ పంచాయితి నందు ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండరు ది. 14-03-2023 తేదీ మధ్యాహ్నం 12 గం.ల వరకు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 3 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయములు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వరుస క్రమం	పనివివరాలు	కాలపరిమితి	ధరావత్తు
1.	మంచినీటి నిర్వహణ-ఒక్కరు	01-04-2023 నుండి 31-03-2024	
2.	పారిశుధ్య పనులు- 6 వ్యక్తులు	01-04-2023 నుండి 31-03-2024	5,000/-
3.	వీధి దీపములు నిర్వహణ-ఒక్కరు	01-04-2023 నుండి 31-03-2024	

గమనిక : గతంలో అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయితి నిధులు నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితి వారికి పూర్తి అధికారం కలదు.

సం/- ముత్తవరపు పావని
సర్పంచ్
గ్రామపంచాయతీ గౌరవరం,
జగ్గయ్యపేట మండలం, కృష్ణాజిల్లా

సం/- బి.జగ్గయ్య
పంచాయితి కార్యదర్శి,
గ్రామ పంచాయితి, గౌరవరం,
జగ్గయ్యపేట మండలం, కృష్ణాజిల్లా









సైన్సుతోనే సమాజాభివృద్ధి

• సెర్ప్ సిఇఒ ఇంతియాజ్ • సేఫ్, ఆంధ్రా లయోలా ఆధ్వర్యంలో సైన్స్ ఎక్స్‌పో ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: నిత్య జీవితంలో సైన్సు అంతర్భాగంగా ఉందని, సైన్సు ద్వారానే సమాజాభివృద్ధి జరుగుతుందని సెర్ సీఈవో ఎఎండి ఇంతియాజ్ అన్నారు. సేఫ్ (స్టెప్ ఎహెడ్ ఫర్ ఈక్వాలిటీ) ఆంధ్రా లయోలా కళాశాల ఆధ్వర్యంలో నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాలలో నిర్వహించిన సైన్స్ ఎక్స్‌పో-2023ని గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఎన్నో మార్పులు వస్తున్నాయని వాటిని విద్యార్థులు తెలుసుకోవడంతో పాటు విజ్ఞానాన్ని ఇతరులకు తెలియజేయాలన్నారు. విద్యార్థి దశ నుండే సైన్సుపై అవగాహన పెంచుకుని ఉన్నత చదువులు చదువుకుని గొప్ప శాస్త్రవేత్తగా ఎదగాలని అన్నారు. విద్యార్థులు తాము నేర్చుకున్న అంశాలను ప్రాక్టికల్‌గా వివిధ సబ్జెక్టులకు సంబంధించిన ప్రయోగాలు చక్కగా చేసి చూపించారని ఈ సందర్భంగా చిన్నారులకు అభినందనలు తెలిపారు. అలాగే ప్రతిఒక్కరూ సమజాంలో జరుగుతున్న మార్పులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కనెక్ట్ ఆంధ్ర సీఈవో కె.శివశంకర్ మాట్లాడుతూ పరిశీలన, పరిశోధన, ప్రశ్నించేతత్వాన్ని విద్యార్థులు అలవరచుకోవాలన్నారు. ప్రకృతిలోని ప్రతి వస్తువు సైన్సుపైనే ఆధారపడి ఉందన్నారు. సైన్సు ఎంత అభివృద్ధి చెందిన సమాజంలో కొన్ని మూఢనమ్మకాలు వస్తున్నాయని, వాటిని విద్యార్థులు నమ్మకుండా సైన్సు నేర్చుకుని గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. రానున్న కాలంలో భారతదేశం సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో మంచి శక్తివంతంగా ఎదగనుందని తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన సేఫ్ అధ్యక్షురాలు జి.జ్యోత్స్న మాట్లాడుతూ మహిళలు, మహిళా సాధికారత గురించి, మహిళల సమస్యల గురించి సేఫ్ వివిధ కార్యక్రమాలను నిర్వహించిందన్నారు. అయితే సమాజంలో స్త్రీ, పురుషులు సమానమనే భావన రావాల్సిన అవసరం ఉందని అందుకు యువత నుండి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఎనిమిది కళాశాలల సహకారంతో సేఫ్ సైన్సు ప్రదర్శను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 260కిపైగా ప్రదర్శనాంశాలు ఉన్నాయని, కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల నుండి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు. పాఠశాల విద్యార్థులతో పాటు ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని తమ విజ్ఞానాన్ని తెలియజేసే విధంగా ప్రదర్శనాంశాలను ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా లయోలా కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ జి.ఎ.పి.కిషోర్, కరస్పాండెంట్ జేవియర్, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ వై.టి.ప్రభు, కళాశాల ఆంగ్లశాఖ ఉపాధ్యాయురాలు డాక్టర్ ఎల్.సుభ, సేఫ్ సెక్రటరీ జి.వాణి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సెర్ప్ సిఇఒ ఇంతియాజ్

అనూహ్య స్పందన

సేఫ్ సంస్థ తొలిసారిగా నగరంలోని ఎనిమిది విద్యాసంస్థల సహకారంతో ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్స్‌పోలో పాఠశాల, కళాశాల విద్యార్థులు వారి సబ్జెక్టుల్లో నమూనాలను ఏర్పాటు చేశారు. పాఠశాల, కళాశాల విద్యార్థులు విడివిడిగా వారి సబ్జెక్టులకు అనుగుణంగా ప్రయోగాలను చేసి ప్రదర్శనగా ఉంచారు. ఆంధ్రా లయోలా కళాశాల విద్యార్థులు స్త్రీ, పురుషులు సమానమేనంటూ వివిధ చిత్రాలతో సహా ఏర్పాటు చేసిన పలు నమూనాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. 250కిపైగా ప్రదర్శనాంశాలు ఇందులో ఉన్నాయి.

సిద్ధార్థ మహిళా కళాశాల ఫైనల్ బిఎస్సీ విద్యార్థినులు ఇండోర్ ఎయిర్ పొల్యూషన్ పేరుతో ఏర్పాటు చేసిన ప్రదర్శన ఆలోచింపజేస్తుంది. ప్రస్తుతం ఎక్కడ చూసినా ఎసిలు వాడటం, అలాగే బయట పొల్యూషన్ కూడా పెరగుతుంది. దీంతో పొల్యూషన్ తగ్గించడం కోసం ఇంట్లో మొక్కలు ఏవిధంగా పెంచాలో విద్యార్థినులు ప్రదర్శనలతో సహా తెలియజేశారు. అలాగే ఇంటిని వివిధ రకాలైన చెట్ల ఆకులతో ఏవిధంగా అందంగా ఉంచుకోవచ్చునో కూడా ప్రదర్శనలో చేసి చూపించారు. పాఠశాల విభాగంలో అట్కిన్‌సన్ విద్యార్థులు రుషిదా, నిహారిక వాతావరణంలో వస్తున్న మార్పులు, భవిష్యత్తు తరాలు పొల్యూషన్ కాకుండా పరిసరాలను ఏవిధంగా ఉంచుకోవచ్చునో ఫ్యూచర్ ఎకోలజీ నమూనాతో చక్కగా వివరించారు. ఆంధ్రా లయోలా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు 'జండర్ ఈక్వాలిటీ' పేరుతో స్త్రీ, పురుషులు ఇద్దరూ సమానమేనని తెలియజేస్తూ ఏర్పాటు చేసిన ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంటుంది. సమాజంలో సగభాగమైన మహిళలకు కూడా సమాన అవకాశాలు ఇస్తే ఏవిధంగా ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందో ప్రదర్శన ద్వారా కళాశాల విద్యార్థులు వివరించారు. మొగల్‌రాజపురంలోని బోయపాటి శివరామకృష్ణ మునిసిపల్ కార్పొరేషన్ విద్యార్థులు షర్మిల, పల్లవి 'హ్యూమన్ హార్ట్' పేరుతో శరీరంలోని వివిధ ఆకృతులను ఏర్పాటు చేశారు. సైన్స్ ఎక్స్‌పో 4వ తేదీ వరకు ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని సేఫ్ అధ్యక్షురాలు జి.జ్యోత్స్న తెలిపారు.



విజ్ఞానదాయకంగా 'లిటిల్ బ్రెయిన్స్ సైన్స్ ఫెస్ట్'

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు విజ్ఞానం, పరిశీలన, ప్రశ్నించేతత్వం అలవరచాలనే ఉద్దేశంతో సిద్ధార్థ నగర్‌లోని 'లిటిల్ బ్రెయిన్స్' స్కూల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెస్ట్ విశేషంగా ఆకట్టుకుంటుంది. గురువారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఫెస్ట్‌లో 3వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు వివిధ సైన్సు ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. తరగతి గదిలో విద్యార్థులు నేర్చుకున్న అంశాలను ప్రయోగాత్మకంగా చేసి చూపించే ఉద్దేశంతోనే ఈ సైన్స్ ఫెస్ట్‌ను ఏర్పాటు చేసినట్లు స్కూల్ డైరెక్టర్ ఫణి ప్రసాద్ ముక్తేవి తెలిపారు. విద్యార్థి ఆలోచనలకు పదను పెడుతూ మెరుగైన విజ్ఞానం పెంపొందించుకునే విధంగా బోధన జరుగుతుందన్నారు. ప్రధానంగా సైన్సు ప్రదర్శనలో విద్యార్థులు అంతరిక్షంలో జరుగుతున్న అంశాలు, అలాగే గ్రహాలు, మానవ శరీరంలోని వివిధ అవయవాలు, వాటి పనితీరు, రక్త గ్రూపులు తెలియచేయడం గురించి వివిధ నమూనాలతో విద్యార్థులు చేసి చూపించారని తెలిపారు. తొమ్మిదవ తరగత విద్యార్థులు వర్ష-జతీష్ న్యూక్లియర్ పవర్ ప్లాంట్, మరో విద్యార్థిని శరి హైడ్రాలిక్ లిఫ్ట్, 5వ తరగతి విద్యార్థులు బృంద, శ్యామ్యూల్ ఇస్రోలో ర్యాకెట్ లాంచింగ్ విధానం ఇప్పటివరకు జరిగిన ర్యాకెట్ ప్రయోగాలను నమూనాలతో వివరించిన విధానం ఆకట్టుకుంటుంది.



7న సాంస్కృతిక బహిరంగ సభ

ప్రజాశక్తి-వన్‌టౌన్: ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐద్వా, సిఐటియు ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన సాంస్కృతిక బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఐద్వా పశ్చిమ నగర అధ్యక్ష, కార్యదర్శులు కుండనాల శేషుమణి, గాదె ఆదిలక్ష్మి తెలిపారు. గురువారం కొత్తపేటలోని మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో సాంస్కృతిక - బహిరంగ సభ బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం పంజా సెంటర్ సమీపంలోని ఖాదర్ సెంటర్‌లో సాయంత్రం 5 నుండి 8 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలతో కూడిన బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళా లోకానికి సేవలు అందించిన స్థానిక సీనియర్ మహిళా యోధులకు సన్మానం జరుగుతుందన్నారు. సభలో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ ఎ.కమల, ప్రముఖ న్యాయవాదులు పొట్లూరి శారద, బలె వెంకట అరుణదేవి పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు ఇ.వి.నారాయణ, వెంకట్రావు, వెంకటరత్నం ఎస్.సుబ్బారెడ్డి, దేవదాసు, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



టైలరింగ్ శిక్షణ ప్రారంభం

విజయవాడ : మహిళలు వృత్తి, విద్యా నైపుణ్యం పెంచుకుని అభివృద్ధి అయితే తద్వారా వారు సమాజ అభివృద్ధికి దోహదపడతారని యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ప్రవీణ అన్నారు. ఎంబి విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న టైలరింగ్ శిక్షణ 8వ బ్యాచ్‌ను గురువారం ఆమె ప్రారంభించి మాట్లాడుతూ మహిళలు ప్రధానంగా విజ్ఞానం నేర్చుకోవాలని, అది చదువు ద్వారా మాత్రమే కాకుండా పరిసరాల నుండి, వృత్తి విద్య ద్వారా పొందాలన్నారు. ఎంబి విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ కమిటీ సభ్యులు కె.స్వరూపరాణి మాట్లాడుతూ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మహిళల ఆర్థిక సాధికారతకు అనేక వృత్తి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బ్యుటీషియన్, శారీ పెయింటింగ్, కంప్యూటర్ శిక్షణ నిరంతరం అందిస్తున్నామన్నారు. టైలరింగ్ శిక్షణ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రతి రోజూ మూడు గంటల పాటు మూడు నెలలు శిక్షణ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ఎంబివికె మహిళా శిక్షణ విభాగం బాధ్యులు పి.విజయ అధ్యక్షత వహించగా ఎంబివికె బాధ్యులు యు.వి.రామరాజు తదితరులు పాల్గొన్నారు.



ఇగ్నో దరఖాస్తుల స్వీకరణకు గడువు పొడిగింపు

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయంలో జనవరి 2023 సెషన్‌కు ఆన్‌లైన్ ద్వారా పోస్ట్ గ్రాడ్యుయేట్, డిగ్రీ, డిగ్రీ ఆనర్స్, పీ.జీ. డిప్లమా, డిప్లమా మరియు సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 10వ తేదీ వరకు గడువు పెంచినట్లు కేబీఎన్ కళాశాలలో గల ఇగ్నో అధ్యయన కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎన్ సాంబశివరావు గురువారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలియజేశారు. అలాగే సీఏ కోర్స్ చదువుతున్న విద్యార్థులకు ఇగ్నో నిర్వహించే ప్రత్యేక బికాం కోర్సులకు కూడా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. పీ.జి రెండవ సంవత్సరం, డిగ్రీ రెండవ, మూడవ సంవత్సరం మరియు సెమిస్టర్ విధానంలో చదివే విద్యార్థులు రీ-రిజిస్ట్రేషన్ ఫీజును రూ.200 ఆలస్య రుసుముతో ఈ నెల 10వ తేదీ వరకు చెల్లించవచ్చని చెప్పారు. అలాగే ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు బిఎ, బీకాం కోర్సులలో ఫీజు మినహాయింపుతో ఆన్‌లైన్ ద్వారా కొత్త అడ్మిషన్ మరియు రీరిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఇతర వివరాలకు ఇగ్నో వెబ్ సైట్‌ని కానీ, మరియు కొత్తపేటలోని కేబీఎన్ కళాశాలలో గల ఇగ్నో అధ్యయన కేంద్రాన్ని గాని లేదా హిందూ హైస్కూల్ ప్రాంగణంలో గల ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని స్వయంగాగానీ లేదా 0866-2565253 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.